# భాగ్యవంతులైన పిల్లల యొక్క శ్రేష్ఠ భాగ్యం యొక్క జాబితా.....7-3-88

అమృతవేళ భగవంతుడైన తండ్రితో మిలనం జరుపుకునేవారు, పరమ శిక్షకుడు, జ్ఞాన సాగరుడు అయిన బాబా ద్వారా చదువు చదువుకునేవారు, కర్మ చేస్తూ కూడా చేసి చేయించే బాబా స్మృతిలో ఉండేవారు, భగవంతుడు తినిపిస్తున్నారు అనే స్మృతిలో బ్రహ్మాభోజనం తినేవారు, బాబా స్మృతి అనే ఒడిలో నిద్రించే శ్రేష్ఠ భాగ్యవాన్ పిల్లల యొక్క శ్రేష్ఠ భాగ్యాన్ని స్మృతి ఇప్పిస్తూ భాగ్యవిధాత బాప్‌దాదా అన్నారు :-

ఈరోజు భాగ్యవిధాత బాప్‌దాదా తన యొక్క భాగ్యవంతులైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డ యొక్క భాగ్యం ప్రపంచంలోని సాధారణ ఆత్మల కంటే శ్రేష్ఠం ఎందుకంటే ప్రతి ఒక్క బ్రాహ్మణ ఆత్మ కోట్లలో కొందరిలో ఒకరు. ఎక్కడ 550 కోట్ల ఆత్మలు మరియు మీ బ్రాహ్మణ చిన్న ప్రపంచం ఎక్కడ! ఆ లెక్కతో చూస్తే ఎంత తక్కువ మంది.అందువలన అజ్ఞాని, అమాయక ఆత్మలతో పోలిస్తే బ్రాహ్మణులైన మీరందరు శ్రేష్ఠ భాగ్యవంతులు. బాప్‌దాదా చూస్తున్నారు – ప్రతి ఒక్క బ్రాహ్మణ ఆత్మ యొక్క మస్తకంలో భాగ్యరేఖ చాలా స్పష్టంగా తిలకం వలె మెరుస్తూ కనిపిస్తుంది. హద్దులోని జ్యోతిష్యులు చేతి రేఖలను చూస్తారు కానీ ఈ దివ్య ఈశ్వరీయ భాగ్యరేఖ ప్రతి ఒక్కరికి మస్తకంలో కనిపిస్తుంది. ఎంత శ్రేష్ఠ భాగ్యమో అంతగా భాగ్యవంతులైన పిల్లల యొక్క మస్తకం సదా అలౌకిక ప్రకాశంతో మెరుస్తూ ఉంటుంది. భాగ్యవంతులైన పిల్లలలో ఏమి గుర్తులు కనిపిస్తాయి? వారి ముఖంలో సదా ఈశ్వరీయ ఆత్మిక చిరునవ్వు అనుభవం అవుతుంది. భాగ్యవంతుల నయనాలు అనగా దృష్టి ఎవరికైనా కానీ సదా సంతోషం యొక్క అలను ఉత్పన్నం చేయడానికి నిమిత్తమవుతుంది. ఎవరికి ఆ దృష్టి లభిస్తుందో వారికి ఆత్మీయత యొక్క ఆత్మిక తండ్రి యొక్క పరమాత్మ స్మృతి యొక్క అనుభవం అవుతుంది. భాగ్యవాన్ ఆత్మ దగ్గరకు రాగానే ప్రతి ఒక్క ఆత్మకు తేలికతనం అనుభవం అవుతుంది. బ్రాహ్మణాత్మలలో కూడా అంతిమం వరకు నెంబరువారీగానే ఉంటారు అదేవిధంగా ఈ గుర్తులు కూడా నెంబరువారీగా భాగ్యవంతులైన పిల్లలందరికీ ఉంటాయి. ముమ్ముందు ఇంకా కూడా ప్రత్యక్షం అవుతాయి.

ఇప్పుడు కొద్ది సమయం ముందుకి వెళ్ళనివ్వండి, కొద్ది సమయంలో ఇప్పుడు అతి మరియు అంతిమం రెండూ అనుభవం అవుతాయి. నలువైపుల ఉన్న అజ్ఞాని ఆత్మలు హద్దులోని వైరాగ్యవృత్తిలోకి వస్తారు మరియు భాగ్యవంత ఆత్మలైన మీరు బేహద్ వైరాగ్య వృత్తి యొక్క అనుభవంలో ఉంటారు. ఇప్పుడు కొన్ని కొన్ని అటువంటి సంఘటనలు జరుగుతున్నా కానీ అటువంటివి జరుగుతూనే ఉంటాయిలే అనే సోమరితనం యొక్క నిద్రలో ఉన్నారు. కానీ ఎప్పుడైతే అతి మరియు అంతిమం యొక్క దృశ్యాలు ఎదురుగా వస్తాయో అప్పుడు స్వతహాగానే వైరాగ్యవృత్తి ఉత్పన్నం అవుతుంది మరియు అతి భయం కారణంగా అందరి యొక్క ధ్యాస స్వతహాగానే ఒకే బాబా వైపుకి వెళ్తుంది. ఆ సమయంలో సర్వాత్మల మనస్సు నుండి అందరి రచయిత, అందరి తండ్రి ఒక్కరే అనే మాట వస్తుంది మరియు బుద్ధి అనేక వైపుల నుండి తొలగి ఒకేవైపుకి స్వతహాగానే వెళ్తుంది. అటువంటి సమయంలో భాగ్యవంత ఆత్మలైన మీ యొక్క బేహద్ వైరాగ్యవృత్తి యొక్క స్థితి స్వతహాగా మరియు నిరంతరం ఉంటుంది. ప్రతి ఒక్కరి మస్తకం ద్వారా భాగ్యరేఖలు స్పష్టంగా

Created by Universal Document Converter

కనిపిస్తాయి. ఇప్పుడు కూడా శ్రేష్ఠ భాగ్యవంత ఆత్మల బుద్ధిలో సదా ఏమి ఉంటుంది? భగవంతుడు మరియు భాగ్యం.

అమృతవేళ నుండి మీ భాగ్యం యొక్క జాబితాను తీయండి, భాగ్యవంతులైన పిల్లలను అమృతవేళ బాబా స్వయంగా మేల్కొల్పుతారు మరియు ఆహ్వానిస్తారు కూడా. నిద్రపోదాం అనుకున్నా కానీ ఎవరో నిద్రపోనివ్వకుండా చేస్తున్నట్లు, ఎవరో మేల్కొల్పుతున్నట్లు, పిలుస్తున్నట్లు అతి స్నేహి పిల్లలు కొందరికి అనుభవం కూడా అవుతుంది. ఇలా అనుభవం అవుతుంది కదా! అమృతవేళ నుండి మీ భాగ్యం చూడండి! భక్తిలో దేవతలను భగవంతునిగా భావించి భక్తులు గంటలు కొట్టి మేల్కొల్పుతారు. కానీ మిమ్మల్ని భగవంతుడు మేల్కొల్పుతున్నారంటే ఎంత భాగ్యం! అమృతవేళ నుండి మొదలుకుని బాబా తన పిల్లల యొక్క సేవాధారియై సేవ చేస్తున్నారు మరియు ఆహ్వానిస్తున్నారు - రండి! బాబా సమాన స్థితిని అనుభవం చేస్కోండి, నాతో పాటు కూర్చోండి అని. బాబా ఎక్కడ కూర్చుంటారు? ఉన్నత స్థానంలో ఉన్నత స్థితిలో ఉంటారు. బాబాతో పాటు కూర్చున్నప్పుడు స్థితి ఏవిధంగా ఉటుంది? ఎందుకు శ్రమిస్తున్నారు? బాబాతో పాటు కూర్చోండి అప్పుడు సాంగత్యం యొక్క రంగు స్వతహాగానే అంటుతుంది. స్థానాన్ని అనుసరించి స్థితి స్వతహాగానే ఉంటుంది. మధువనానికి వచ్చినప్పుడు స్థితి ఏవిధంగా ఉంటుంది? యోగం జోడించవలసి వస్తుందా లేక యోగం జోడించబడే ఉంటుందా? అందుకే అందరూ ఇక్కడే ఉండిపోవాలని కోరుకుంటారు కదా! ఇప్పుడు మిమ్మల్ని అందరినీ మరో 15 రోజుల పాటు ఉండిపోమని అంటే సంతోషంతో నాట్యం చేస్తారు కదా! అంటే స్థానం యొక్క ప్రభావం స్థితిపై పడుతుంది. అదేవిధంగా అమృతవేళ పరంధామానికి లేదా సూక్ష్మవతనానికి వెళ్ళండి, బాబాతో పాటు కూర్చోండి. అమృతవేళ శక్తిశాలిగా ఉంటే రోజంతా సహాయం స్వతహాగానే లభిస్తుంది. ఓహో నా భాగ్యం! దినచర్య భగవంతునితో ప్రారంభమయ్యింది! అని మీ భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకోండి.

ఇంకా ఏమి భాగ్యమో చూడండి! స్వయంగా బాబా శిక్షకునిగా అయ్యి మిమ్మల్ని చదివించడానికి ఎంత దూరదేశం నుండి వస్తున్నారు! ప్రజలు భగవంతుని దగ్గరకు వెళ్ళడానికి ప్రయత్నిస్తారు కానీ బాబాయే స్వయంగా శిక్షకునిగా అయ్యి చదివించడానికి మీ వద్దకు వస్తున్నారు. మరి ఎంత భాగ్యం! ఎంత సమయం నుండి సేవాపాత్రలను అభినయిస్తున్నారు. ఎప్పుడైనా సోమరి అవుతారా? ఈరోజు తలనొప్పిగా ఉంది. రాత్రి సరిగ్గా నిద్రపట్టలేదు ..... ఇలా ఏ సాకు అయినా చెప్తారా? ఈవిధంగా బాబా ఎలా అయితే అలసిపోని సేవాధారి అయ్యి సేవ చేస్తున్నారో అదేవిధంగా బాబా సమానంగా పిల్లలు కూడా అలసిపోని సేవాధారి అవ్వాలి. మీ దినచర్యను చూడండి ఎంత భాగ్యమో! సదా స్నేహి, గారాభ పిల్లలకు సదా బాబా చెప్తారు - ఏ సేవ చేస్తున్నా, లౌకికం అయినా, అలౌకికం అయినా, కుటుంబంలో ఉంటున్నా, సేవాకేంద్రంలో ఉంటున్నా ఏ కర్మ అయినా చేయండి, ఏ విధి అయినా నిర్వర్తించండి కానీ సదా చేసిచేయించే బాబా చేయిస్తున్నారు, నేను కేవలం నిమిత్తంగా అయ్యి సేవ చేయడానికి నిమిత్తమయ్యాను, చేయించేవారు చేయిస్తున్నారు అని అనుభవం చేస్కోండి. ఒంటరిగా లేను, చేయించే రూపంలో కర్మ చేసే సమయంలో కూడా బాబా తోడుగా ఉన్నారు. మీరు అయితే కేవలం నిమిత్తులు, భగవంతుడు విశేషంగా చేయించేవారు. అసలు ఒంటరిగా ఎందుకు చేస్తున్నారు? నేను ఒంటరిగా చేస్తున్నాను అనే భావం ఉంటే ఈ నేను అనే భావం మాయకి ద్వారం. ఆ తర్వాత మరలా మాయ వచ్చేసింది అని అంటున్నారు. ద్వారం

Created by Universal Document Converter

తెరిచి అంత మర్యాద చేస్తున్నప్పుడు ఎదురుచూస్తున్న మాయ ఎందుకు రాదు? ప్రతి కర్మలో చేయించే బాబా చేయిస్తున్నారు అనే భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకుంటే ఏ భారం ఉండదు. చేయించేవారికి తోడుగా ఉన్నవారికి ఏ భారం ఉండదు. యజమానిగా అయిపోతే భారం వచ్చేస్తుంది. నేను బాబా బిడ్డను మరియు యజమాని బాబా, యజమాని తన బిడ్డతో చేయిస్తున్నారు అని అనుకోవాలి పెద్దవారిగా అయిపోతే పెద్ద దు:ఖం వచ్చేస్తుంది. బిడ్డగా అయ్యి యజమాని ఆజ్ఞానుసారం చేయండి. ఈ భాగ్యం ఎంత గొప్పది! ప్రతి కార్యంలో బాబా భాధ్యునిగా అయ్యి తేలికగా చేసి ఎగిరింప చేస్తున్నారు. కానీ జరిగేది ఏమిటంటే ఏదైనా సమస్య వచ్చినప్పుడు అంటున్నారు బాబా ఇది నువ్వే చూస్కో అని, ఆ సమస్య సమాప్తి అయిపోయినప్పుడు మరలా దానిలోనే లీనం అయిపోతున్నారు. కానీ అసలు సమస్య వచ్చే విధంగా చేసుకోవటం దేనికి? చేయించే బాబా అజ్ఞానుసారం ప్రతి కర్మ చేసుకుంటూ వెళ్ళండి; అప్పుడు కర్మ శ్రేష్టంగా ఉంటుంది మరియు శ్రేష్ట కర్మకి ఫలంగా సదా సంతోషం, తేలికతనం, ఫరిస్తాస్థితిని అనుభవం చేసుకుంటారే కానీ కర్మ బంధనలో బంధించబడరు. చేయించేవారు బాబా అని బాబాతో సంబంధం జోడించబడి ఉంది కనుక నిమిత్తభావంలో ఎప్పుడు నేను అనేది రాదు. అప్పుడు నిర్మాణంగా అయ్యి నిర్మాణ కార్యాన్ని చేస్తారు.ఇలా మీకు ఎంత భాగ్యమో!

ఇంకా మీకు బ్రహ్మాభోజనం తినిపించేది ఎవరు? పేరే బ్రహ్మాభోజనం. బ్రహ్మాభోజనం కాదు, బ్రహ్మాభోజనం. బ్రహ్మ యజ్ఞానికి సదా రక్షకుడు. ప్రతి ఒక్క బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులకు బ్రహ్మాబాబా ద్వారా బ్రహ్మాభోజనం లభించవలసిందే. మామూలుగా కూడా ప్రజలు మాకు భగవంతుడు భోజనం పెడుతున్నారు అని అంటారు కానీ భగవంతుడు ఎవరు అనేది వారికి తెలియదు కానీ అలా అంటారు. బ్రాహ్మణ పిల్లలకు బాబా తినిపిస్తున్నారు. లౌకిక సంపాదన చేసుకుంటూ ధనాన్ని ప్రోగు చేసుకుంటున్నా, దాని ద్వారానే భోజనం చేస్తున్నా కానీ మీ సంపాదనను మొదట బాబా భండారాలో వేస్తారు. అప్పుడు మీ భండారా భోళానాధుని భండారా అయిపోతుంది. ఎప్పుడు కూడా ఈ విధిని మర్చిపోకూడదు. లేకపోతే మేము సంపాదించుకుని మేము తింటున్నాము అని అనుకుంటారు. మీరు నిమిత్తులు, నిమిత్తులకు తనదంటూ ఏమీ ఉండదు.కనుక మేము మా సంపాదనతో తింటున్నాము అనే సంకల్పం కూడా రాకూడదు. నిమిత్తులు అంటే అన్నీ బాబాకి అర్పించేసారు. అప్పుడు అది నీది అయిపోయింది. నాది అనేది ఏదీ లేదు. నిమిత్తులు అనగా నీది అనేవారు గృహస్థీలు అనగా నాది అనేవారు. మరి మీరు ఎవరు? గృహస్థీలు అయితే కాదు కదా! భగవంతుడు తినిపిస్తున్నారు, బ్రహ్మాభోజనం లభిస్తుంది – ఈ నషా బ్రాహ్మణాత్మలకు స్వతహాగానే ఉంటుంది. మరియు బాబా యొక్క గ్యారంటీ ఏమిటంటే 21 జన్మలు బ్రాహ్మణాత్మలు ఎప్పుడూ ఆకలితో ఉండరు. ఈ జన్మలో కూడా పప్పు, రొట్టె ప్రేమతో తింటారు. శ్రమతో కాదు. అందువలన సదా అమృతవేళ నుండి ఏమేమి భాగ్యం లభించింది అనే స్మృతిలో ఉండండి. మీ దినచర్య గురించి ఆలోచించండి.

జోల పాడుతూ మిమ్మల్ని నిద్రింపచేసేది కూడా బాబాయే. బాబా ఒడిలో నిద్రపోండి అప్పుడు అలసట, అనారోగ్యం అన్నీ మర్చిపోతారు మరియు విశ్రాంతిగా ఉంటారు. రండి బాబా (ఆ రామ్) అని ఆహ్వానించండి అప్పుడు విశ్రాంతి స్వతహాగానే వస్తుంది. ఒంటరిగా నిద్రపోతే ఏవేవో సంకల్పాలు వస్తాయి. బాబాతో పాటు స్మృతి అనే ఒడిలో నిద్రపోండి. మధురమైన పిల్లలూ!

Created by Universal Document Converter

ప్రియమైన పిల్లలూ! అనే జోలపాట వింటూ నిద్రపోండి. అప్పుడు చూడండి, ఎంత అలౌకిక అనుభవం అవుతుందో! ఇలా అమృతవేళ నుండి రాత్రి వరకు భగవంతుడు చేయిస్తున్నారు, నడిపించేవారు నడిపిస్తున్నారు, చేయించేవారు చేయిస్తున్నారు - సదా ఇదే భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకోండి. ప్రత్యక్షం చేయండి. హద్దులోని మత్తు కూడా త్రాగనంత వరకు ఎక్కదు, కేవలం సీసాలో ఉంచుకుంటే వచ్చేస్తుందా? అదేవిధంగా ఇవన్నీ బుద్ధిలో ఉన్నాయి కానీ వాటిని ఉపయోగించండి. త్రాగటం లేదా ప్రత్యక్షం చేయటం అంటే స్మృతిలోకి తీసుకురావటమే. దీనినే స్మృతిస్వరూపంగా అవ్వండి అని అంటారు. ఎంత భాగ్యవంతులు! రోజూ మీ భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకుని సమర్ధంగా అవ్వండి మరియు ఎగురుతూ వెళ్ళండి. ఏమి చేయాలో అర్ధమైందా? డబల్‌విదేశీయులు (మధ్యపానం) హద్దులోని నషా యొక్క అనుభవీలు. ఇప్పుడు ఈ బేహద్ నషాను స్మృతిలో ఉంచుకోండి. అప్పుడు సదా భాగ్యం యొక్క రేఖ మస్తకంపై సదా మెరుస్తూ స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడు కొందరికి గుప్తంగా కనిపిస్తుంది, కొందరిది ప్రత్యక్షంగా కనిపిస్తుంది. కానీ సదా భాగ్యం యొక్క స్మృతిలో ఉంటే రేఖ మస్తకంపై మెరుస్తూ కనిపిస్తుంది మరియు ఇతరులకు కూడా అనుభవం చేయిస్తూ ఉంటారు. మంచిది.

సదా భగవంతుడు మరియు భాగ్యం యొక్క స్మృతిస్వరూప సమర్ధ ఆత్మలకు, సదా ప్రతి కర్మలో చేసేవారిగా అయ్యి కర్మ చేసే శ్రేష్టాత్మలకు, సదా అమృతవేళ బాబాతో పాటు ఉన్నతస్థానం మరియు ఉన్నతస్థితిలో స్థితులయ్యే భాగ్యవంత పిల్లలకు, సదా స్వయం యొక్క మస్తకం ద్వారా శ్రేష్టభాగ్యరేఖను ఇతరులకు అనుభవం చేయించే విశేష బ్రాహ్మణులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మూడు రకాలైన స్నేహం మరియు మనస్ఫూర్వక స్నేహి పిల్లల యొక్క విశేషతలు ...... 12-3-88

సర్వ సంబంధాల యొక్క అనుభవం చేయించే దివ్యబుద్ధి, బేహద్ బుద్ధి యొక్క దాత బాప్‌దాదా తన యొక్క మనస్ఫూర్వక స్నేహి పిల్లలతో అన్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క స్నేహి, సహయోగి మరియు శక్తిశాలి - ఈ మూడు విశేషతలతో సంపన్న పిల్లలను చూస్తున్నారు. ఈ మూడు విశేషతలు ఎవరిలో అయితే సమానంగా ఉంటాయో వారే విశేషాత్మలలో నెంబరువన్ ఆత్మ స్నేహిగా ఉండాలి మరియు సదా ప్రతి కార్యంలో సహయోగిగా కూడా ఉండాలి మరియు వెనువెంట శక్తిశాలిగా కూడా ఉండాలి. అందరూ స్నేహులే కానీ స్నేహంలో 1. మనస్ఫూర్వక స్నేహం. 2. సమయ ప్రమాణంగా అవసరార్ధం స్నేహం మరియు 3. కష్ట సమయంలో స్నేహం. ఎవరైతే మనస్ఫూర్వక స్నేహిగా ఉంటారో వారి విశేషత ఏమిటంటే సర్వ సంబంధాలను మరియు సర్వ ప్రాప్తులను సదా సహజంగా, స్వతహాగా అనుభవం చేసుకుంటారు. ఒక్క సంబంధం యొక్క అనుభూతిలో కూడా లోటు ఉండదు. ఎటువంటి సమయమో అటువంటి సంబంధం యొక్క స్నేహాన్ని రకరకాలుగా అనుభవం చేసుకుంటారు. సమయం

Created by Universal Document Converter